క్లుప్తంగా

రాయడం నేర్పించాలి


విద్యార్థులను అడుగుతున్న ఎంఈవో

తానూరు: విద్యార్థులకు చదవడం రాయడం తప్పనిసరిగా నేర్పించాలని ఎంఈవో నరేందర్.. ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని బోల్సా గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు దత్తాత్రి వినోద్ తదితరులు ఉన్నారు.

నేడు బీజేపీ కార్యకర్తల సమావేశం

తానూరు: మండల కేంద్రంలోని ఎమ్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు వై.చిన్నారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీనికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హాజరవుతారని.. గ్రామాల నాయకులు సకాలంలో రావాలని కోరారు.

అంగడీశ్వర ఆలయంలో పూజలు


కోనేరులో దీపదానం చేయిస్తున్న అర్చకుడు

కడెం: మండలంలోని ఎలగడప శివారులో ఉన్న పురాతన అంగడీశ్వర ఆలయంలో కార్తీక ఏకాదశి, ద్వాదశిని పురస్కరించుకుని పూజలు నిర్వహించారు. అర్చకుడు చరణ్‌శర్మ దీపారాధన, కోనేరులో దీపదానం చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జడ రాజేందర్, కాంగ్రెస్ నాయకుడు దుల్లె వెంకటేశ్, కొత్తమద్దిపడగ, పాతమద్దిపడగ, పెత్తర్పు, మాసాయిపేట్, నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామస్తులు ఉన్నారు.

'కారకులను శిక్షించాలి'

ముధోల్: బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఎన్ఎస్‌యూఐ ముధోల్ మండలాధ్యక్షుడు శశికుమార్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతిప్రియ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి.. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ ప్రారంభించారు. కొంద్ర రమేశ్, బర్కుంట నరేందర్, దత్తురాం, ఉమామహేశ్వర్, ప్రవీణ్‌రెడ్డి, ఏపీఎం సునంద, సీసీ ముత్యం, ఎస్ హెచ్‌జీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జోనల్‌స్థాయి క్రీడా పోటీలు


వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

ముధోల్: మండలకేంద్రంలో జోనల్‌స్థాయి క్రీడాపోటీలు కొనసాగుతున్నాయి. బుధవా రం వాలీబాల్ పోటీలు నిర్వహించగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు. జోనల్ పరిధిలో 12 గురుకులాల నుంచి 1,020మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటున్నారు.

ఆటో దగ్ధం


కాలిపోయిన ఆటో వద్ద బాలాజీ

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో బాలాజీకి చెందిన ఆటోకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రోజు మాదిరి ఇంటిముందు ఆటోను నిలిపి ఉంచగా.. గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి నిప్పంటించారు. బుధవారం ఉదయం ఆటోను పరిశీలించగా పూర్తిగా కాలిపోయి ఉంది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమలత పేర్కొన్నారు.

ఇంటింటి సర్వేకు సహకరించాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఆయా గ్రామాలకు చెందిన 31మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన సర్వేపై కొందరు చేస్తున్న దుష్ప్రచారం పట్టించుకోవద్దని.. ఎన్యూమరేటర్లు అడిగిన వివరాలు చెప్పాలని సూచించారు. అనంతరం ఆయిల్‌పాం సాగు చేసిన కడెం, దస్తురాబాద్‌కు చెందిన రైతులు ఎమ్మెల్యేను కలిశారు. తమకు సబ్సిడీ సక్రమంగా రావడం లేదని.. రుణాలు పెంచి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, డీటీ జాదవ్ శంకర్, ఎంపీవో కవిరాజు, ఆర్ఐ తక్కన్న, సీనియర్ అసిస్టెంట్ నాగోరావు, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గభవాని, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశ్, వెంకటేశ్, సంతోశ్‌రెడ్డి, వాజీద్‌ఖాన్, సలీం, తదితరులున్నారు.


కడెంలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

పెంబి: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో 12 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మందపల్లిలో కాంగ్రెస్ నాయకుడు మాద భీమన్న కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వప్నీల్‌రెడ్డి, గుడిసె రమేశ్, గొర్ల రాజన్న, శంకర్, భీంరావు, గోపాల్ తదితరులు ఉన్నారు.

వివరాలు పక్కాగా నమోదు చేయాలి

- ఆర్డీవో కోమల్‌రెడ్డి

భైంసారూరల్: సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్‌లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వే పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వారి వెంట ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎన్యూమరేటర్లు ఉన్నారు.

తానూరు: ఇంటింటి సర్వేలో భాగంగా అన్ని వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ సూచించారు. మండలంలోని ఉమ్రి(కే)లో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను బుధవారం పరిశీలించారు. ఎంపీవో నసీరొద్దీన్, పంచాయతీ కార్యదర్శి అవినాశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటి సర్వేను ఎంపీడీవో రాధ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఒక కుటుంబం పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాతే మరోచోటకు వెళ్లాలని సూచించారు.


భైంసారూరల్ : సర్వే వివరాలను తెలుసుకుంటున్న ఆర్డీవో కోమల్‌రెడ్డి

సారంగాపూర్: మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి సర్వేను తహసీల్దార్ శ్రీదేవి పరిశీలించారు. ఎన్యూమరేటర్లు పూర్తి సమాచారం చెప్పాలని ప్రజలకు సూచించారు.

ముథోల్: మండల కేంద్రంతోపాటు, తరోడా గ్రామంలో కొనసాగుతున్న సర్వేను బుధవారం నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. వారి వెంట పలువురు అధికారులు ఉన్నారు.

ఖానాపూర్: ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి జీవరత్నం అన్నారు. బుధవారం మండలంలోని తర్లపాడ్‌లో ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఎంపీవో రత్నాకర్‌రావు, ఏఎస్‌వో సదాశివ్, సూపర్‌వైజర్ శ్రీలత తదితరులు ఉన్నారు.


లక్ష్మణచాంద : సర్వే పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధ


సర్వే తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

భైంసాటౌన్: బీజేపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లి గంగాధర్ సూచించారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో మండల సంస్థాగత ఎన్నికల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18లోగా బూత్‌స్థాయిలో కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు, మండల సంస్థాగత ఎన్నికల కోఆర్డినేటర్ తాలోడ్ శ్రీనివాస్, సభ్యత్వ నమోదు జిల్లా కోఆర్డినేటర్ సుష్మా రెడ్డి, మండలాధ్యక్షుడు భూమేశ్, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్

ఆలయాల్లో పూజలు

ఖానాపూర్: కార్తీకమాసం పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న అన్నపూర్ణ మహాదేవాలయంలో తులసీ కల్యాణం, తదితర పూజలు చేశారు. గురువారం గోదావరి వద్ద అన్నపూర్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు అర్చకులు కీర్తి రాఘవశర్మ పేర్కొన్నారు.

లక్ష్మణచాంద మండలంలో..

లక్ష్మణచాంద: పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని మండలంలోని పీచర, మునిపెల్లి, పార్‌పెల్లి, చింతల్‌చాంద గ్రామాల్లో గోదావరి ప్రాంతంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలు వెలిగించి గోదావరిలో వదిలారు.


తులసీ కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

సంక్షిప్త వార్తలు

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

లోకేశ్వరం: రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ తరఫున పోరాడుతామని ఆ పార్టీ ముధోల్ సమన్వయ కమిటీ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్దుల్లాపూర్, ధర్మోరలో ఉన్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో ధాన్యం నిలవలు పేరుకుపోయినప్పటికీ.. కొనుగోళ్లు ప్రారంభించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ముధోల్ సమన్వయ కమిటీ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రావుల పోశెట్టి, మహేశ్, గణేశ్, ప్రవీణ్, తోట వినిత్ ఉన్నారు.

పరామర్శ

లక్ష్మణచాంద: హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి తండ్రి సూర్యారావు ఇటీవల మృతి చెందారు. దీంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు జగిత్యాల జిల్లా తిమ్మాపూర్ మండలం ధర్మపురి గ్రామంలో న్యాయమూర్తి శ్రీదేవి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావును పరామర్శించారు. ఈసందర్భంగా సూర్యారావు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లక్ష్మణచాంద మండలాధ్యక్షుడు రాజేశ్వర్, సురేశ్, వినేశ్, గంగయ్య, భీమేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

భైంసాటౌన్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పట్టణ సీఐ గోపినాథ్ అన్నారు. బుధవారం పట్టణంలోని వాసవి హైస్కూల్‌లో ముందస్తు బాలల దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలను సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై ఎండీ గౌసుద్దీన్, పాఠశాల డైరెక్టర్ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ హరిప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ గ్రామానికి చెందిన గున్నాల ముత్యంకు రూ.25 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. బుధవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ తన నివాసంలో లబ్ధిదారుకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పిప్పెర వెంగళరావు, హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

ధాన్యాన్ని తూకం వేయాలి

లోకేశ్వరం: కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని సంస్థాగత ఎన్నికల మండల ఇన్‌ఛార్జి సిరం సుష్మారెడ్డి అన్నారు. బుధవారం లోకేశ్వరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, జిల్లా కార్యదర్శి నల్ల రమేశ్, నాయకులు శ్రీధర్, చిన్నారావు, సాయికిరణ్, శ్రీధర్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, జీవన్ ఉన్నారు.

పల్లకి ఊరేగింపు

తానూరు: కార్తీకమాసం పురస్కరించుకుని మండల కేంద్రంలోని విఠలేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పల్లకి ఊరేగింపు సేవలు కొనసాగుతున్నాయి. బుధవారం గ్రామంలోని వీధుల్లో గురుడ వాహనం పల్లకి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు గురుడ వాహనాన్ని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పింటు మహారాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ వర్ధంతి

కుంటాల: మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో బుధవారం కాళోజీ నారాయణరావు వర్ధంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల అరెస్టు

ఖానాపూర్: బాసర ట్రిపుల్ ఐటీ ఘటనను నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్‌లో పాల్గొన్న పలువురు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పోలీసులు అరెస్టు చేసి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై రాహుల్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పడాల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ప్రతీ ధాన్యపు గింజ కొంటాం

సోన్: రైతులు తీసుకొచ్చిన ప్రతీ ధాన్యపు గింజను మద్దతు ధరకు కొంటామని నిర్మల్ పీఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్ అన్నారు. మండలంలోని న్యూవెల్మల్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం సన్నరకాలకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు మండల వ్యవసాయ విస్తరణాధికారి ఉమమహేశ్వరి సోన్, న్యూవెల్మల్, బొప్పారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు తోట సాయన్న, బొల్లి దయాకర్, శ్రీనివాస్, దెశెట్టి సరిత, దొడ్ల నర్సయ్య, సి.గంగాధర్, చిన్నయ్య, సాయన్న, రాజన్న, గంగాధర్, భోజన్న తదితరులు ఉన్నారు.


న్యూవెల్మల్‌లో కేంద్రం వద్ద రైతులకు అవగాహన కల్పిస్తున్న రాజేందర్

బస్సు కోసం గ్రామస్తుల నిరసన

దస్తురాబాద్:తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం మండలంలోని గొడిసీర్యాల ఎక్స్‌రోడ్డుపై గొడిసీర్యాల గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సమీపం నుంచి జగిత్యాల, ఉట్నూర్ వైపు వెళ్లే బస్సులను కనీసం ఒక ట్రిప్పు అయినా గ్రామంలోకి రప్పించాలని కోరారు. దీంతోమున్యాల, గొడిసీర్యాల గోండుగూడలోని రాజరాజేశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. నిరసన సమాచారం తెలిసి ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్సై శంకర్ అక్కడకు వచ్చి ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడారు. రూటు సర్వే నిర్వహించి బస్సు వచ్చేలా చర్యలు తీసుకుంటామనడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.


మహిళలతో మాట్లాడుతున్న సీఐ సైదారావు

పాఠశాలలు తనిఖీ చేసిన ఎంఈవోలు

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, పెద్దూర్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఎంఈవో గంగాధర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కుంటాల: వచ్చే నెలలో నిర్వహించే నాస్ పరీక్షకు విద్యార్థులు సన్నద్ధం కావాలని ఎంఈవో ముత్యం పేర్కొన్నారు. మండలంలోని కల్లూరు కేజీబీవీలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు నాస్ పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వో సువర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.


పెద్దూర్‌లో చదివిస్తున్న ఎంఈవో గంగాధర్

విద్యాసామగ్రి పంపిణీ

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ ఉన్నత పాఠశాలలో బుధవారం శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు జామెట్రి బాక్సులు, 400పెన్నులు, ప్రైమరీస్కూల్ విద్యార్థులకు 70 స్కేళ్లు, ఎరేజర్స్, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు టి.శ్రీనివాస్, కోశాధికారి రామ్మోహన్, సభ్యులు ఎ.బాలశేఖర్, నాగేశ్, రాజశేఖర్, అమర్ సీహెచ్.రవీందర్ ఉన్నారు.

దెబ్బతిన్న 'చెత్త' వాహనాలు


పనికి రాకుండా పోతున్న ట్రాక్టర్ ఇంజిన్లు

నిర్మల్ మున్సిపల్ కార్యాలయం వెనుక ఆవరణలో రూ.లక్షలు విలువ చేసే వాహనాలు, వాటి పరికరాలు కొన్నేళ్లుగా మూలనపడి తుప్పు పడుతున్నాయి. కొద్దిపాటి మరమ్మతులు చేయకపోవడంతో శిథిలమై పనికిరాకుండా పోతున్నాయి. చెత్త సేకరణతోపాటు రోడ్డు శుభ్రం చేసేందుకు ఉపయోగించే ఈ వాహనాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్


ఆటో ట్రాలీ దుస్థితి


రోడ్డును శుభ్రం చేసే పరికరం


బ్యాటరీలు పనిచేయని వాహనాలు

లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం


ఉత్సవమూర్తులతో ఆలయానికి వస్తున్న భక్తులు


కల్యాణం తిలకిస్తున్న భక్తులు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ 40వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. పండితులు చక్రపాణి వాసుదేవాచార్యులు, నరసింహమూర్తి ఆధ్వర్యంలో యాగ శాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, యజ్ఞం, ధ్వజారోహణం కల్యాణం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఉత్సవమూర్తులు, పట్టువస్త్రాలను భాజాభజంత్రీల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న, నిమ్మల రమేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కావలి సంతోశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఖానాపూర్: సంక్షేమ హాస్టళ్లలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించా లని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరాజ్‌కు సిబ్బందితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు కనీస వేతనం రూ.20వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దుర్గం లింగన్న, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, కనకదుర్గ, కిరణ్ తదితరులు ఉన్నారు.


వినతిపత్రం ఇస్తున్న కార్మికులు